# శృంగార సంవేదం

కొండ్రెగుల శ్రీనివాసరావు

అతడు ఎక్కడెక్కడో తిరిగి ఇల్లు చేరాడు.

తలుపు తీసిన ఆమెని చూస్తూ విస్తుపోయాడు.

చెదిరిన కుంకుమ, రేగిన ముంగురులూ, పగిలిన చేతిగాజులుతోనున్న ఆమెని చూసి హతాశుడయ్యాడు. అతని మనసు కీడు శంకిస్తోంది.

ఆమె దోషిలా తల దించుకుని నేల చూపులు చూస్తోంది.

'ఏమైందని?' అడుగుదామనుకుని అంతలోనే ఆగిపోయాడు.

ఏదో చెప్పాలని పెదవి విప్పబోయి అంతలోనే ఆగిపోయిందామె.

'ఏమైంది సుజాతా?' ఎలాగో సాహసించి అడిగాడతడు.

'మీ...మీ....స్నేహి...తుడు...' చెప్పబోతూంటే పెదాలు వణికినాయి ఆమెకు.

'మూర్తి వచ్చాడా?' యాష్‌ట్రేలో వున్న సిగరెట్ ముక్కల్ని చూస్తూ అడిగాడు.

'వచ్చాడు.... వచ్చి...'

'వచ్చి?'


'మీరెక్కడికెళ్లారని అడిగాడు'.

'ఆ తరువాత?.

'చెప్పాను. ఆయన్ని కూర్చోబెట్టి కాఫీ చేయటానికని వంటింట్లోకి వెళ్లాను.'

'ఆ...'

'స్టవ్ మీద డికాషన్ మరగబెడుతుండగా వెనుక చప్పుడయితే చూశాను అతను నేరుగా వంటింట్లోకి వచ్చేశాడు. నేను కాస్త గాబరా పడ్డాను. కానీ అతడు ఏదో చెబుతున్నాడు. నన్ను ప్రేమిస్తున్నానని నన్ను ఆరాధిస్తున్నానని చెబుతూ నన్ను కరుణించమని వేడుకుంటు




ఈ వారం శృంగార కథ

న్నాడు. నాకు ఆ పరిస్థితి చాలా భయం కలిగించింది. అతడు ఏదేదో చెబుతూ ప్రాధేయపడుతూనే ఉన్నాడు.'

'తరువాత ఏమైంది?' అడిగాడు ఆత్రంగా.

'నాకు నోట మాట రావటం లేదు. స్త్రీ దగ్గర పురుషుడు ఎందుకింతగా దిగజారిపోతాడా? అని ఆలోచిస్తున్నాను. అప్పుడే.... సరిగ్గా అప్పుడే..'

'అప్పుడే.... ఏం జరిగింది?'

అప్పుడు నేనూహించని విధంగా నన్ను పైశాచికంగా వాటేసుకున్నాడు. నేను పెనుగులాడుతున్నాను. విడిపించుకోవాలనీ ప్రయత్నిస్తున్నాను. అతని ముందు నా బలం సరిపడలేదు. నేను అతని కౌగిలిలో బందీ అయ్యాను. అతడి చేతులు నా శరీరాన్ని తడిమేస్తున్నాయి. ఏదేదో చేసేయాలని తపించిపోతున్నాడు. నా నడుంచుట్టూ చేతులు బిగించి తన పెదాలతో నా పెదవులని బంధించివేశాడు.'

అతడు ఇక వినలేకపోయాడు.

వద్దు ఏ పురుషుడికి కూడా ఇలాంటి పరిస్థితి దాపరించవద్దు.

'నేను నిస్సహాయురాలినయ్యాను. స్పృహ కోల్పోతున్నట్లు అయింది, కళ్ళు మూతలు పడుతూంటే అతడి చేతులులోంచి వ్రేలాడుతూ నేలకి జారిపోయాను. అతడికి భయం వేసిందిగాబోలు ఇంట్లోంచి పారిపోయాడు. నేను ఆ షాక్ నుంచి తేరుకోక మునుపే మీరు రావటం జరిగింది.'

చెప్పటం అయిపోయిందన్నట్లు ఆగింది ఆమె.

అతడిలో అగ్ని పర్వతాలు బ్రద్దలవుతున్నాయి.

★ ★ ★ ★ ★

అతడు దాదాపు రెండు గంటలు నుంచి ఉన్మాదిలా చెట్ల వెంబడి, పుట్టల వెంబడి తిరుగుతున్నాడు.

విన్న వాస్తవం విస్ఫోటమై హృదయాన్ని వికలం చేస్తూంది. మనసు పరిపరి విధాలుగా పరిభ్రమిస్తోంది.

ఆలోచనల్లు తేనెటీగల్లా ముసురుకుంటూ రొద పెడుతున్నాయి. ప్రశాంతతని దూరం చేస్తూన్నాయి.

మూర్తి.....???

ఆపద్బాంధవుడు....సహృదయుడు... స్నేహశీలి... సహనశీలి... తన సర్వస్వం వాడే అనుకున్న మూర్తి ఇంతటి దారుణానికి ఎలా తయారయ్యాడు?

విచక్షణ కోల్పోయి మనుష్యులు మృగాల్లా ఎందుకు తయారవుతారు?

ఆ క్షణికమైన ఆనందం కోసం తపిస్తారేగాని ఆవేశం వల్లారేక ఉత్పన్నమయ్యే అనర్థాలు గురించి ఆలోచించరెందుకని?

నమ్మిన వాడే వెన్నుపోటు పొడుస్తూ మిత్రద్రోహానికి తలపడితే ఇక తనకేమిటిదారి?

ఏం పాపం చేశాడని తనకీ శిక్ష?

ఎందుకు.... ఎందుకిలా జరిగింది?

అసలు లోపం ఎక్కడుంది?

అంతు చిక్కటం లేదు.

ఆలోచనల్లకి అంతం దొరకటం లేదు.

పోని ఇంగితం వాడికి లేనప్పుడు ఆమెకైనా ఉండొద్దా? వెనుక నుంచి వచ్చి వాటేసుకున్నదాకా ఏం చేస్తూంది? పారనవ్వడి వినిపించదా? అంత నిర్లక్ష్యం దేనికి?

ఆమె దగ్గర ఆపాటి చనువు లేకపోతే అతడు అంత సాహసం ఎలా చేయగలడు?

పురుషుని హృదయంలో స్త్రీ రేపే ఉద్వేగం ఏ సాహసానికైనా సంసిద్ధ పరుస్తూందంటారు. తన భార్య ప్రవర్తన అతడ్ని కవ్వించటానికి దోహదపడిందా? అయితే ఆమెలో ఏ అంశం అతడ్ని ఆకర్షించింది.

ఆ సొగసైన చిరునవ్వా?

ముసిముసి నగవులతో సిగ్గు అభినయించటమా?

క్రీగంట చూపులా?

లేదా నీమలకింపైన ముద్దు పలుకులా?

ఏది? ఏది ఆకర్షించింది అతడ్ని.

ఆ శరీరమూ, ఆ సంపులూ, ఆ సోయలూ అన్నీ తనకే తనకే సొంతం అనుకున్నాడు ఇన్నేళ్ళూ... కానీ వాటిని కాజేయటానికి కూడా చోరులున్నారు.

అతడికి దుఃఖం ముంచుకొచ్చింది.

చేతులలో ముఖం దాచుకున్నాడు.

'సార్!'

'..............'

'సార్!' ఎవరో పిలుస్తూన్నారు. అతడు తల పైకెత్తి చూశాడు. ఎదురుగా ఇద్దరమ్మాయిలు.

'ఆటోగ్రాఫ్ కావాలి సార్?'

తనెవరో అతడికి గుర్తొచ్చింది చాలా బావుంది సార్! కథలు కూడా చాలా చక్కగా రాస్తూన్నారు. మేము మీ అభిమానులం సార్!'

నేనొకప్పుడయితే వాళ్ళని సంతృప్తి పరచగలిగుండేవాడు. కానీ ఇప్పుడున్న పరిస్థితి....

ముభావంగా సంతకం చేసి పుస్తకాలు వాళ్ళకిచ్చేశాడు.

అతడివైపు చిత్రంగా చూస్తూ వెళ్ళిపోయారు వాళ్ళు.

అవును తను రచయిత.

అయితే మట్టుకు సమస్యలుండవా? తనూ మనిషేకదా!

కాకపోతే పరిష్కారాలు పాత్రలకి లభించినంత తేలికగా జీవితాలకి లభించవు. రేపు ఈ విషయం ఏనైనా లీక్ అయిందంటే తన పరువు ప్రతిష్ఠలే ఏమౌతాయి? ఆలోచిస్తూంటే అతడికి భయం వేసింది.

రాస్కెల్ మూర్తిగారు ఎంత పనిచేశాడు.

'హలో.....'

భుజమ్మీద చేయి పడేసరికి అటు చూశాడతడు.

మూర్తి.

ఎదురుగా నవ్వుతూ నిల్చున్నాడు.

వెతకబోయిన తీగె కాలికే తగిలింది.

అతడి కోపం కట్టలు తెంచుకుంది.

విసురుగా లేచి మూర్తి కాలర్ పట్టుకున్నాడు.

'ఎంత ద్రోహం చేశావురా పాపాత్ముడా? నిన్ను... నిన్ను... నిలువునా చీరేసినా పాపం ఉండదు.' కోపంతో వూగిపోతున్నాడు అతడు.

మూర్తి స్థాణువయ్యాడు.

'ఏం జరిగిందిరా?' గొంతు పెగల్చుకుని అడిగాడు.

'చేసిన నిర్వాకం చాలదన్నట్టూ మళ్లీ నా నోటితో చెప్పటం' అంటూ కోపంతో కలియబడి మూర్తిని ఎక్కడబడితే అక్కడ కొట్టసాగాడు.

'మూర్తి విదిలించుకున్నాడు. ఒక్క తోపుతో దూరంగా అతడ్ని నెట్టేసి

'ఒరే రాస్కెల్ నీకు దయ్యం పట్టింది. జరిగిందేమిటో నిదానంగా చెప్పటం మానేసి పబ్లిక్ ప్లేస్‌లో ఏమిట్రా రభస?' కోపంగా అడిగాడు.

'నీకు కాదురా రభస.. నాకూ.. నా జీవితాన్నే రభస చేశావు.'

అప్పటికే చుట్టూ నలుగురయిదుగురు గుమ్మిగూడారు.

ఇహ లాభం లేదని ఎవరూ లేని ఏకాంత ప్రదేశానికి అతడ్ని బలవంతంగా ఈడ్చుకుపోయాడు మూర్తి.


'చెప్పరా! ఏం జరిగిందో ఇప్పుడు చెప్పు' నగరుస్తూ అడిగాడు మూర్తి.

'సుజాతని ఏం చేశావు నువ్వు. ఆమె అంతా చెప్పింది నాతో.'

'అంతా చెప్పడమేమిటి? ఆమెని నేనేం చేశాను. నాకేమీ అర్థం కావటం లేదు' ఆశ్చర్యపోతూ అడిగాడు మూర్తి.

'ఆమెని ప్రేమిస్తూన్నానని ఆరాధిస్తూన్నానని చెబుతూ సుజాతపై అత్యాచారానికి సిద్ధపడలేదా?'

సరిగ్గా అప్పుడు పేలింది అతడి దవడ మాట. పూర్తి కాకమునుపే.



మూర్తి కోపంతో వూగిపోతున్నాడు.

'ఇంత సేపూ నీకు పిచ్చి పట్టిందనుకున్నానురా... సుజాత... నా తల్లి. ఆమెని నేనే నాశనం చేసుకోవడ మేమిటి? కళ్లు పోవూ? పద ఇప్పుడే ఇంటికి వెళ్దాం. ఆమె ముందరే తేల్చుకుందాం. ఇన్నేళ్ళ మన పరిచయంలో నన్ను అర్థం చేసుకున్నది ఇంతేనన్న మాట. ఒరే! నీకో విషయం తెలుసా? ఫైర్ ఎక్సిడెంట్‌లో పోయిన నా చెల్లెలుని సుజాతలో చూసుకుంటున్నానన్న సంగతి తెలిస్తే నువ్విలా మాట్లాడవు. అయినా మీ ఇద్దరికీ ఏం వచ్చింది. ఏం పట్టుకుందిరా! ఇష్టం లేకపోతే ఇంటికి రావొద్దని ఫ్రాంక్‌గా చెప్పేసేయ్. అంతేగాని నిష్ఠూరాలుతోనో. నిందలుతోనో ఎందుకురా బాధిస్తావు? నన్నెందుకు బాధిస్తావు?'

స్థాణువవటం ఈసారి అతడి వంతయింది.

మూర్తి ఆవేదన చూస్తూంటే అతన్నే నమ్మాలనిపిస్తూంది. అతడు కాస్త తేరుకున్నాక జరిగిందంతా చెప్పసాగాడు.

వింటున్నకొలది మూర్తి ముఖంలో నవ్వు చోటు చేసుకుంది.

● ● ●

ఆ సహజ సుందర వాతావరణంలో

ఆమె, తనని తాను మైమరిచి పచ్చికను పాన్పు చేసుకుని సవళిస్తోంది.

అతడు ఆమె శరీరానికి తన శరీరాన్ని సేవనేసి స్వర్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో నిమగ్నమైయున్నాడు.

పరిసరాలు తమ ఉనికిని తామే మర్చిపోయి సృష్టికార్యాన్ని తిలకించటానికి ఆయత్తమౌతున్నాయి.

ఆమె పరిష్వంగంలో గువ్వలా ఒదిగిపోతున్నాడు అతడు.

అధరాల్ని అందుకుంది ఆమె.

గాఢ చుంబనం...

నరాల్లో తంత్రులు మీటుతున్నట్లు ఉక్కిరిబిక్కిరి అవసాగాడు.

వెలి కురికిన అతని ఉత్సాహం ఆమెలో చొచ్చుకుపోతూంటే అణువణువు విచ్చుకుంటూ మధురానుభూతితో మనసు మత్తుగా మూలుగుతూంటే అతడు ఉత్సాహంతో మరింత విజృంభిస్తూ తీరాన్ని చేరాలని తపిస్తున్నాడు.

ఆమెలో అతడు అంతర్లీనం అవుతున్నకొలది తియ్యని బాధ నళ్ళంతా వ్యాపిస్తూ పరవశింప జేస్తూంది.

రెండే రెండు క్షణాలు.

అయితేనేం అవి మధుర క్షణాలు.


రసానందానికి సోపానాలు.

చిరస్మరణీయమైన శృంగార జ్ఞాపకాలు.

సమస్త శక్తులు హరించుకుపోయినట్లు అతడు అశక్తుడయి నిర్వీర్యుడయి ఆమెమీద ఒరిగిపోయాడు.

'ఈ ప్రియురాలు మాట కాదనవుగా! చెబితే ఆచరణలో పెట్టగలవా మరి?'

'ఓ తప్పకుండా...' ప్రపంచాన్ని సైతం తెచ్చివ్వగల నిశ్చయం.




మేనేజర్: నైట్ వాచ్‌మెన్‌కి నీ అర్హత ఏమిటి?
అభ్యర్థి: నాకు నిద్రలో లేచినడిచే అలవాటు ఉందండి.

కె. శ్రీనివాసరెడ్డి, కొంకుదురు.

'అయితే విను. రోజుకి ఒకరు చొప్పున పద్నాలుగు రోజులూ పడక సుఖం కావాలి నాకు. దేహచింత తీర్చువాడు ఆరడుగులు అందగాడై బల పెరిగిన వాడై వనితా సౌఖ్యం తెలిసినవాడై వుండాలి. ప్రతీరోజూ ఒక్కొక్కర్ని చొప్పున పద్నాలుగు మంది పరపురుషుల్నీ నీవే తీసుకురావాలి. పద్నాలుగు రోజులు అనంతరం పక్షం రోజుల ఈ పక్షి సాంగత్యం నీకు లభిస్తుంది.'

ప్రపంచంలో ఏ స్త్రీ కూడా కోరని కోరిక అది.

అతడి మొహంలో ఎలాంటి భావమూ లేదు.

నిశ్చయం... నిశ్చలం... నిర్మలత్వం...

తన ప్రేమని గొప్పదని నిరూపించుకోవటానికి ప్రియురాలి కోరిక తీర్చే నిమిత్తం పర పురుషుల అన్వేషణకై బయల్దేరాడు అతడు.

... ... ... ....

అక్కడితో ఆమె చదవటం ఆపింది.

చదువుతున్నంత సేపు ఆమెనే చూస్తున్నాడు అతడు.

'ఎలా ఉంది సుజీ!' ఆత్రంగా అడిగాడు.

'ఇలాంటి కథలు రాయటంలో మీ ఉద్దేశం?' అడిగింది అతి మామూలుగా.

'రొటీన్ నుంచి వెరయిటీ కోసం చేసే ప్రయత్నం. అయినా చూస్తున్నావుగా మిగతా కథలు ఎలా ఉంటున్నాయో.. అందుకే నాకంటూ ఓ ప్రత్యేకతను సృష్టించుకునే ప్రయత్నమే ఈ కథ. ఆ సంగతి సరే! అతడి ప్రేమ చాలా విలువైనదనీ గొప్పదనీ నువ్వు అంగీకరించటం లేదా?' అడిగాడు.

'అతడు ఎంత ప్రేమోన్మాది అయితే మట్టుకు అది సాధ్యమే అంటారా?'

ప్రశ్నించింది సుజాత.

'ఎందుకు సాధ్యం కాదు?'

ఆమె మాట్లాడకుండా మౌనం వహించింది.

అక్కడతో ఆ టాపిక్ ఆగిపోయింది.

★★★★★

ఆలోచన్ల నుంచి అతడు తేరుకున్నాడు.

మంచుతెర తొలిగిపోయింది.

చిక్కు ముడి కాస్త విడిపోయింది.

ఆమె ఎందుకలా తనని నమ్మించిందో అతడికి అర్థం అవసాగింది.

భార్యని పర పురుషుడు తాకాడని తెలిస్తేనే ఓర్వలేని తనకి త్యాగం గురించి గొప్పగా చెప్పటం కోసం పర పురుషుల్ని ప్రేయసి దగ్గరకు తీసుకువచ్చే ధీరోత్తముడి కథ రాసే అర్హత లేదనిపించింది.

వాస్తవానికి అవాస్తవానికి ఎంత తేడా?

చిన్న అబద్ధం ద్వారా సుజాత తనకి కనువిప్పు కలిగించింది.

అతడికి ఆ క్షణం ఆమెని అభినందించాలనిపించింది. వడివడిగా ఇంటి వైపు నడక సాగించాడు.

'నన్ను క్షమించు సుజా!'

'మీరే నన్ను క్షమించాలి' అంది సుజాత.

ఆమె ముందర మాట్లాడటానికి కూడా అర్హత లేనివాడిలా నిల్చుకున్నాడు అతడు.

'మీరో మంచి రచయిత కావాలని నా ఆకాంక్ష. మీ లోపాల్ని మీకు చూపించటానికి అలా ప్రవర్తించాను. అంతకు మించి ఎలాంటి ఉద్దేశం లేదు. దురదృష్టవశాత్తు శృంగారానికి దుర్గతి ప్రాప్తించింది. నాటి కథల్లో కనబడే శృంగార సౌందర్యాలూ, శృంగార సంవేదాలూ నేటి కథల్లో కాన రావటం లేదు. అసలు మీ కథకుల్లో శృంగారం పట్ల గౌరవమే ఉన్నట్లు అగిపించటం లేదు. రాసేవాళ్లకి మర్మావయాల పట్ల మైకమే గానీ అది జన్మస్థానమనే జ్ఞానమే కరువయింది. ఇలాంటి దుస్థితిలో చదివేవాళ్లకి మాత్రం శృంగార పట్ల గౌరవం ఏం కలుగుతుంది? అవాస్తవంగా అసహజంగా సంఘటనల పేర్పుతో రాసే రచనలు పాఠకుల మీద ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయో ఒక్కసారి ఆలోచించండి. ఆ మాత్రం ఆలోచించటం మీలాంటి రచయితల కనీస బాధ్యత. అసభ్య పదజాలంతో అంగాంగాలనీ వర్ణించటమే శృంగారం కాదు. లాలిత్యంగా సంవేదంగా (చక్కగా మలచి) చెప్పే ప్రయత్నం చేయండి. నాలుగు గోడల మధ్య బతికేదానను. నాలుగు పుస్తకాలు చదివి జ్ఞానమనుకుని అజ్ఞానంతో ఏదేదో వాగేసినట్లున్నాను. తప్పే అయితే నన్ను క్షమించరూ!''

అతడు ఆమెనే చూస్తున్నాడు. విప్పారిన నేత్రాలుతో. విస్మయంతో.

పైన తిరుగుతున్న సీలింగు ఫ్యాను వైపు చూస్తూ ఆలోచిస్తున్నాడు అతడు.

ప్రక్కన సుజాత అమాయకంగా నిద్రపోతూంది.

గాలికి కదిలే ఆమె ముంగురులు కథల మీద కబుర్లాడుతున్నట్లనిపించాయి అతనికి. ఆమె మాటలే అతడి చెవుల్లో ప్రతి ధ్వనిస్తున్నాయి.

సద్విమర్శ ఎప్పుడూ సహాయకారే అవుతుంది.

అతడు లేచి టేబులు సొరుగులోంచి రాసిన కాగితాలు తీసి చింపేశాడు. స్థిమితంగా ఆలోచిస్తున్నకొలది మెదడులో వస్తువు కథగా రూపు దిద్దుకుంటోంది. కాగితం కలం అందుకుని రాయటానికి ఉపక్రమించాడు.

ఓ శృంగార సంవేదానికి 'నాంది' అది. ●